## 39వ వార్డులో అన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర - విశాఖ సిటీ : శ్రీ నూకాలమ్మ అమ్మవారి పండగ మహోత్సవాల్లో భాగంగా ఆదివారం మధ్యాహ్నం 39వ వార్డు పరిధి కన్వెయర్ బెల్ట్ ప్రాంతంలో నూకాలమ్మ అమ్మవారి ఆలయం ఎదుట భారీ అన్నదానం కార్య క్రమం చేపట్టారు. ఈ అన్నదానం కార్య క్రమాన్ని జనసేన పార్టీ నాయకురాలు, శ్రీకనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్ కొల్లి సింహాచలం చేతులుమీదగా ప్రారం భించారు. సుమారు 2 వేల మంది ఈ అన్న ప్రసాదంను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆలయ కమిటీ ప్రతి నిధులు గంగారాజు, జిలాని, పైడం నాయుడు, రీసు రాజు, నాయుడు, చంద్రరావు, రామలక్ష్మి, మాధురి, స్థానిక నాయకులు రమణమ్మ, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# మే 20న అఖిల భారత సమ్మెను విజయవంతం చేయండి

## అఖిలపక్ష కార్మిక సంఘాల సదస్సు పిలుపు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ అనుసరిస్తున్నటువంటి కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా మరియు కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరుతూ మే 20వ తేదీ నాడు అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అఖిలభారత సమ్మెకు పిలుపునివ్వడం జరిగింది. ఈ సమ్మెను విశాఖలో జయ ప్రదంగా నిర్వహించేందుకు ఈ రోజు27.4.25న అల్లూరి సీతా రామరాజు విజ్ఞాన కేంద్రంలో అఖిలపక్ష కార్మిక, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. ఈ సదస్సులో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సిహెచ్. నర్సింగరావు, ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్, ఏఐటీయుసి జాతీయ ఉపాధ్యక్షులు డి.ఆది నారాయణ సిఎఫ్టియుఐ జాతీయ అధ్యక్షులు ఎన్.కనకారావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మికులు బ్రిటిష్ కాలం నుండే సాధించు కున్నటువంటి కార్మిక హక్కులను కాలరాచేందుకు ప్రయత్నిస్తుందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చిందన్నారు. ఈ లేబర్ కోడ్స్ అమలు జరిగితే కార్మికులు సమ్మె చేసే హక్కును, సంఘం పెట్టుకునే హక్కును, యాజమాన్యంతో జీతభత్యాలు బేరం ఆడుకోనే హక్కును కోల్పోతారన్నారు. యజమానికి నచ్చితే ఉద్యోగం నచ్చకపోతే తొలగించే విధంగా చట్టాల్లో మార్పు తీసుకొచ్చిందన్నారు. కనీస వేతనాలు పిఎఫ్, ఈఎస్ఐ, సామాజిక భద్రత, పెన్షన్ సౌకర్యం లాంటివన్ని కోల్పోతారన్నారు. కార్మికులను బానిసలుగా మార్చే ఈ లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు పోరాడుతున్నాయన్నారు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరుతూ మే 20వ తేదీ నాడు దేశవ్యాప్తంగా అఖిలపక్ష కార్మిక, ఉద్యోగ సంఘాలు సమ్మెకు పిలుపునిచ్చాయన్నారు. గ్రామీణ ప్రాంతంలో రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు ఈ సమ్మెను బలపరుస్తూ హర్తాల్ కు పిలుపునిచ్చాయని తెలిపారు. తక్షణమే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమ్మె జయప్రదం కోసం విస్తృతంగా కార్మిక వర్గంలోకి ప్రచారం చేయాలని పిలుపు నిచ్చారు. కార్మిక చట్టాలు ఉన్నప్పుడే కార్మికులకు సక్రమ మైనన్యాయం జరగడం లేదన్నారు. లేబర్ కోడ్స్ అమలు అయితే కార్మికులకు ఉద్యోగ భద్రత ఉండదన్నారు. ఇప్పటికే ప్రభుత్వం పరిశ్రమలో తనిఖీలను చేయడం లేదన్నారు. ప్రమాదాల జరిగి వందల మంది చని పోతున్న లాభాలే పరమావధిగా యాజమాన్యాలు ఉంటున్నాయి తప్ప కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించడం లేదన్నారు. మే 20 సమ్మె కార్మిక హక్కుల రక్షణ కోసం కార్మికుల భవిష్యత్తు కోసం జరుగుతున్న సమ్మెని ఈ సమ్మెను జయప్రదం చేయడం ద్వారా మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు అధ్యక్ష వర్గంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కే ఎస్ వి కుమార్, ఐఎన్టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నాగభూషణం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎం మన్మధరావు వ్యవహరించారు. ఈ సమావేశంలో పబ్లిక్ సెక్టర్ కోఆర్డినేషన్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ కే యం శ్రీనివాస్, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ కన్వీనర్ మణి, ఐఎన్టీయూసీ నాయకులు రామచంద్రరావు, ఏపీ ఎఫ్టియు నాయ కులు దేవా, సిఎఫ్టియుఐ నాయకురాలు లక్ష్మిలతో పాటు వివిధ పరి శ్రమలు రంగాలు యూనియన్స్ నుంచి పెద్ద ఎత్తున కార్మికులు హాజ రయ్యారు. సదస్సు లో అఖిలపక్ష కార్మిక సంఘాల తరపున లేబర్ కోడ్స్ రద్దు చేయాలని మే 20న జరుగుతున్న సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కేఎస్వి కుమార్ తీర్మానాన్ని ప్రవేశపెట్టగా సభ్యులందరూ దీనిపై మాట్లాడి ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సదస్సుకు ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎస్కె రెహమాన్ ఆహ్వానం పలకగా ఐఎన్టిసి జిల్లా నాయకులు కొండబాబు వందన సమర్పణ చేశారు.

## పదో తరగతి ఫలితాల్లో గిరీష్ విద్యానికేతన్ ప్రతిభ

విశాలాంధ్ర - పెదగంట్యాడ : పెదగంట్యాడ ప్రాంతానికి చెందిన 76 వార్డు గాంధీ నగర్ లో ఉంటున్న గిరీష్ విద్యానికేతన్ 2024- 25 పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభంజనం సృష్టించింది. నూటికి నూరు శాతం మార్కుల్లో ఉత్తీర్ణత సాధించారు. మొదటి స్థానంలో లలిత భావన 589 మార్కులు సాధించగా మోనిష బేగం 581 మార్కులు సాధించి రెండవ స్థానం, మూడవ స్థానంలో యశ్వంత్రి 579, నాల్గవ స్థానంలో వెంకట రేష్మ 578 మార్కులు సాధించారు. మొదటి నాలుగు స్థానాలు అమ్మాయిలు విజయం సాధించారు. మొత్తంగా పాఠశాలలో నూరు శాతం విజయం సాధించారు. ఈ సందర్భంగా ఎం.ఈ.ఓలు శ్రీనివాసరావు, రమణాజీలు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతీ ఏడాది స్కూల్ లో విద్యార్థిని విద్యార్థులు నూరు శాతం విజయం సాధిస్తారని అన్నారు. క్రమ శిక్షణతో కూడిన విద్యను పిల్లలకు అందిస్తామని తెలిపారు.

## అమృతరావుకు ఘన నివాళి

విశాలాంధ్ర - పెదగంట్యాడ : విశాఖ ఉక్కు కర్మాగారం ఏర్పాటు కోసం ఉద్యమించిన నేత స్వర్గీయ టి. అమృతరావు త్యాగం మరువలేనిదని ఉక్కు కార్మిక సంఘాలు, అసోసియేషన్‌ల నేతలు ఘన నివాళులు అర్పించారు. స్వర్గీయ అమృతరావు 36వ వర్ధంతి ఆదివారం ఉక్కు నగరంలో జరిగింది. కార్మిక సంఘాల నాయకులు అమృతరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లా డుతూ స్వర్గీయ అమృత రావు ఉక్కు కర్మాగారం ఏర్పాటు కోసం ఆమరణ దీక్ష చేపట్టారని ,ఆయన చేసిన పోరాటం వల్లే ఉక్కు కర్మాగారం ఏర్పాటు సాధ్యమయ్యిందని అన్నారు .ఈ ఉద్యమంలో 32 మంది ప్రాణాలు కోల్పోయారని, వారిని స్మరించు కోవడం మన బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉక్కు ఏ.ఐటియూసి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.ఎస్ఎన్ రావు, డి.ఆదినారాయణ, నాయకులు జి.ఆనంద్, డి.వి.ఆర్ రెడ్డి, పెంటా రావు, సి.ఐటియూ గౌరవ అధ్యక్షులు జె.అయోధ్యరామ్, రామ స్వామి, ఓ.బిసి అధ్యక్షులు బి.అప్పారావు, మాజీ కౌన్సిలర్ వై.వరలక్ష్మి, పిట్టా రెడ్డి, బి.సాయి పాల్గొన్నారు.

## శ్రీ మరిడిమాంబను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే అదీప్‌రాజ్

విశాలాంధ్ర - పెందుర్తి : పెందుర్తి ప్రాంత ప్రజల ఆరాధ్య దేవత శ్రీ మరిడిమాంబ పండుగ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ అన్నం రెడ్డి అదీప్ రాజ్, మాజీ కార్పొరేటర్ శరగడం చిన అప్పలనాయుడు, గోరపల్లి సర్పంచ్ గొరపల్లి శ్రీను తదితర వైసిపి నాయకులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు నిర్వాహకులు వారికి స్వాగతం పలికి తీర్థప్రసాదాలను అందజేశారు.

## పిలా శ్రీనివాసరావుకే మేయర్ అభ్యర్థిగా బిఫాం

### విశాఖ అభివృద్ధి కోసమే మేయర్‌ని మారుస్తున్నాం గండి బాబ్జి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : మేయర్ మార్పు విశాఖ కోసమే జరుగుతుంది అని రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు. ఆదివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పీలా శ్రీనివాసరావు కి బీఫాం బాబ్జి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అధోగతి పాలైతే నాలుగేళ్ల జీవీఎంసీ వైసిపి పాలనలో విశాఖ అభివృద్ధి కుంటు పడిపోయిందని అన్నారు. కూటమి పాలనలో విశాఖను అభివృద్ధి అభివృద్ధి చేయాలనే దృక్పథంతో కూటమి నాయకులు మేయర్‌ను మార్చాలని నిర్ణయించారని చెప్పారు. రాష్ట్రంలో కూటమి పాలనతో రాష్ట్రం అభివృద్ధి జరుగుతున్నది. ఇప్పుడు మేయర్ మార్పుతో విశాఖపట్నం మరింత అభివృద్ధి చెందుతుందని బాబ్జి ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం జీవీఎంసీలో మేయర్ ఎన్నిక జరగనుంది. ఈనెల 19వ తేదీన మేయర్ పై పెట్టిన అవిశ్వాస తీర్మానంలో కూటమి విజయం సాధించడంతో అధికారికంగా నేడు మేయర్ గా శ్రీనివాసరావు ఎన్నిక జరిగిన వెంటనే మేయర్ గా ప్రమాణ స్వీకారం చేస్తారని తెలుస్తోంది. టిడిపి అధిష్టానం గ్రేటర్ మేయర్ పగ్గాలు పీలాకే శ్రీనివాస్ అప్పగిస్తూ నిర్ణయించినట్లు తెలిసింది.

## భక్తులతో పోటెత్తిన సింహాద్రి, భైరవ ఆలయాలు

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామివారి గంధం అమావాస్య సందర్భంగా పుష్కరిణి, స్వామివారి క్షేత్ర పాలకుడు అయిన భైరవ స్వామివారి ఆలయం భక్తులతో పోటెత్తింది. ఆదివారం అమావాస్య కావటంతో ఉత్త రాంధ్ర, ఒడిశా, సముద్రపు తీర ప్రాంతాల్లో ఉన్న మత్స్య కారులు ఈరోజు సింహాద్రి అప్పన్న దర్శనం చేసుకున్నారు. మత్స్యకారులు సముద్రపు వేటకు వెళ్లే ముందు సింహాద్రి అప్పన్న దర్శించుకుంటారు ముందుగా పుష్కరిణిలో స్నానం ఆచరించి స్వామివారి దర్శనానికి వెళ్లారు. వారికి వచ్చిన ఆదాయంలో కొంత ఆదాయాన్ని స్వామి వారి హుండీలో సమర్పించారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లన్నీ ఆలయ అధికారులు చేశారు. అదేవిధంగా కొండక్రింద అడవివరం కో-ఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ బంటుపల్లి మహేష్ బృందం కార్పొరేటర్ పివి సమక్షంలో సుమారు మూడు వేలమందికి ఉచిత అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## అవయవ దానం చెయ్యండి

విశాలాంధ్ర - పెదగంట్యాడ : చిన నడుపూరు లో ఉన్న జనరేషన్ యువర్ చిల్డ్రన్ హోమ్ పిల్లల ఆశ్రమం వద్ద కనితి అప్పలరాజు కుమారుడు కనితి దుర్గాప్రసాద్ శివ 8వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిహెచ్ రాముడు అధ్యక్షతన జరిగింది. ముఖ్య నాయ కులు ఎంప్లాయిస్ ఈ కార్యక్రమంను ప్రోత్సహించిన యు రామస్వామి మాట్లాడుతూ దుర్గాప్రసాద్ 8 ఎనిమిదవ వర్ధంతి సందర్భంగా అవయవాలు దానం చేశారు. ఇటువంటి అవయవ దానం చేయడం వలన ఐదుగురు మనుషులు బతికే ఉన్నారు. మనుషులకు గొప్ప వ్యక్తిగా తల్లిదండ్రులు ధైర్యాన్ని కూడా మెచ్చుకోవాలి. ఎందరో మహానుభావులు ఇలాంటి త్యాగానికి మనం ఘన మైన నివాళులు అర్పిస్తున్న అర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంను పురస్కరించుకొని జనరేషన్ యువర్ చిల్డ్రన్ హోమ్ పిల్లలకు ఎల్కేజీ నుంచి నాలుగో క్లాస్ చిన్నపిల్లలకు పెన్నులు పెన్సిల్లు మిఠాయి బ్రేక్ఫాస్ట్ అందజేశారు ఈ కార్యక్రమానికి కార్మిక సంఘాల ఐఎన్టిసి నాయ కులు జెర్రిపోతు ముత్యాలు, ఓబిసి సీంసిరి శ్రీనివాస్ , నమ్మి అప్పారావు సిఐటియు జి శ్రీనివాస్ నమ్మి రమణ, నాయకులు పాల అప్పల రెడ్డి, మంత్రి గోపీనాథ్, హెచ్ఎంఎస్ నాయకులు దొమ్మటి అప్పారావు, ద్వారపూడి గురునాథ్, ద్వారపూడి వెంకటరావు, కె.వి రమణ, కె.వి చారి తదితరులు పాల్గొన్నారు కార్మిక సంఘాల నాయకులు నివాళులు అర్పించారు.

## కరాటే వేసవి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

### యువతకు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు పిలుపు

విశాలాంధ్ర - భీమిలి : వ్యక్తి వికాసానికి, మానసిక స్థైర్యం అభివృద్ధికి క్రీడలు చాలా వరకు ఉపయోగ పడతాయని వాటిని యువకులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రెమో లయన్స్ డ్రాగన్ మార్షల్ ఆర్ట్స్ గౌరవ అధ్యక్షులు గంటా నూకరాజు పిలుపునిచ్చారు.వేసవి సందర్భంగా యువతకు సంస్థ ఫౌండర్ రెమో యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కరాటే శిక్షణ తరగతులను ముఖ్య అతిథిగా విచ్చేసిన గంటా నూకరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రస్తుతం పిల్లలకు ఏది అవసరమో ముం దుగా గుర్తించి వారికి అందులో నైపుణ్యం ఇవ్వాలన్న సంకల్పంతో ఉచిత కరాటే శిబిరాలను ఏర్పాటు చేయుటకు ముందుకు వచ్చిన రెమో లయన్స్ డ్రాగన్ మార్షల్ ఆర్ట్స్ ఫౌండర్ రెమో యాదవ్‌కి నా హృదయ పూర్వక ధన్యవాదములు అని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను ప్రోత్సాహించాలని విజ్ఞప్తి చేసారు. క్రీడల్లో బాగా రాణించిన వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కొలువులో ప్రత్యేకమైన ముద్ర ఉంటుందని అన్నారు. ప్రభుత్వాలు అందించే ఆ అవకాశాన్ని చేజిక్కుంచుకోవాలంటే ఇప్పటినుండే మంచి తర్ఫీదు అవసరమని గంటా నూకరాజు అన్నారు. సంస్థ ఫౌండర్ రెమో యాదవ్ మాట్లాడుతూ వేసవి శిబిరాలు గత దశాబ్దం కాలం నుండి ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రతీ ఏడాది విద్యా ర్థుల సంఖ్య పెరుతుందని అన్నారు. ఈ ఏడాది ఈ శిబిరాలు భీమిలిలో ఉన్న ఎన్టీఆర్ మినీ స్టేడియం, గొల్లలపాలెంలో ఉన్న సిదార్ స్కూల్, కోరాడపేట సంగివలస, తగరపువలసలో రామ కృష్ణ విద్యాలయం, ఆనందపురంలో పోలీస్ స్టేషన్ వెనుక ఈ శిబిరాలు ఏర్పాటు చేసామని అన్నారు. ఏప్రిల్ 27 నుండి జూన్ 8వ తేదీ వరకు ఈ శిబిరాలు నిర్వహిస్తామని చెప్పారు. శిక్షణ పూర్తయిన తర్వాత విద్యార్థులకు ప్రసంసాపత్రాలు ఇవ్వడం జరుగుతుందని తెలియజేసారు. అందువలన ఈ సదవకాశాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెమో లయన్స్ డ్రాగన్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు వరహాలరావు, తగరపువలస మణికంఠ స్వీట్స్ అధినేత ఆదిమూలపు నాగరాజు, మాజీ కౌన్సిలర్ గొలగాని నరేంద్రకుమార్, బోర శ్రీనివాసరెడ్డి, శిక్షణ కోచ్‌లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - పెదగంట్యాడ : జీవీఎంసీ 65వ వార్డు పరిధి వాంబే కాలనీ ప్రాంతంలో ఉన్న గరుడాద్రి కొండపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో అరుదుగా వచ్చే ఆది వారం అమావాస్యచం పురస్కరించుకొని ఆలయ కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో జరిగిన ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తుల పాల్గొని కాలభైరవ స్వామికి అభిషేకాలు పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రతి అమావాస్యకు కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కాలభైరవ స్వామికి ఎంతో ఇష్టమైన రోజు అమావాస్యని చెప్పేరు. అమావాస్యలలో సర్వేశ్వం అమావాస్య ఎంతో శక్తివంతమైనదిగా మన పెద్దలు చెబుతారని అన్నారు. ఇంతటి శక్తివంతమైన ప్రాముఖ్యత కలిగిన అమావాస్యలో కాలభైరవ స్వామిని దర్శించుకుని పూజిస్తే వారి అనుకున్న కోరికలు తీరుతాయని ప్రజల విశ్వసిస్తారు అన్నారు. అనంతరం పూజకు విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలోమద్దాల అప్పారావు, కమలాకర్, కాంట్రాక్టర్ రామకృష్ణ,హిమజ, కోవిరి జానకి, చిట్టమ్మ, కుమారి, బొబ్బిలి స్వాతి, సంతు, ప్రసాద్, చాముండేశ్వరి మరియు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## భర్త కనిపించడం లేదని భీమిలి స్టేషన్లో మహిళ ఫిర్యాదు

విశాలాంధ్ర - తగరపువలస : భీమిలి మండలం గొల్లల తాళ్లవలసకు చెందిన లొడగల పాపయ్య తండ్రి అప్పారావు అనే వ్యక్తి గత కొన్ని రోజులుగా కనిపించడం లేదని అతని యొక్క భార్య లొడగల బంగారమ్మ భీమిలి స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వృత్తిపరంగా గొర్రెల కాపరి అయిన పాపయ్య 22వ తేదీన జీతమునకు అని వెళ్లి ఈరోజు వరకు ఇంటికి చేరుకోలేదని అతని యొక్క భార్య ఫిర్యాదులో తెలిపింది కేసు నమోదు చేసిన భీమిలి పోలీస్ స్టేషన్ వారు త్వరలోనే ఆచూకీ తెలుసుకుంటామని బాధితురాలికి తెలియజేశారు.

## యువత, విద్యార్థులు శ్రమదానం

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యువత విద్యార్థులు స్వచ్ఛందంగా శ్రమదానం చేశారు. పాఠశాలలో ఇటీవల కాలంలో మొక్కలు వేసి ఉండడంతో ప్రస్తుతం వేసవి సెలవుల దృశ్య పాఠశాలలకు సెలవులు కావడంతో మొక్కలు ఎండిపోకుండా నీళ్లు పోసి సేవాభావాన్ని చాటుకున్నారు.పాఠశాల సైన్సు ఉపాధ్యాయులు బి ముత్యాల నాయుడు స్థానికంగా నివాసం ఉంటూ ప్రతిరోజు పాఠశాలలో క్రీడామైదానములు పరిశీలించి స్థానిక విద్యార్థులు యూత్ తో మొక్కలను పెంచే విధంగా చర్యలు చేపడుతున్నారు ఇటీవల కాలంలో ఈ పాఠశాల పీఎం శ్రీ పథకానికి ఎంపిక రావడంతో పాఠశాలలోని క్రీడా మైదానం కిచెన్ గార్డెన్ ప్రధానోపాధ్యాయులు కేఆర్ కే పట్నాయక్ వ్యాయామ ఉపాధ్యాయులు ప్రసాద్ చర వేగంగా పనులు చేపట్టారు. అదే సమయంలో దాతల సహకారంతో సమకూర్చిన మొక్కలను పాఠశాల ఆవరణలో వేసి ప్రతిరోజు నీరు పెట్టేవారు. ప్రస్తుతం పాఠశాలలు సెలవులు కావడంతో పాఠశాల వాచ్మెన్ అప్పారావు, మొక్కలు పెంచే బాధ్యత స్థానిక యువత, విద్యార్థులు స్వచ్ఛందంగా శ్రమదానం చేశారు. నూతన షటిల్ కోర్టు ఏర్పాటు చేయడంతో దూళి ఎగరకుండా కోర్టు మొత్తం నీటితో తడిపి శ్రమదానం చేశారు. స్థానిక విద్యార్థులు కిలాని వెంకటేష్ కోనారి లోకేష్ కంచిబోయిన గోవర్ధన్, కొలగాని కార్తీక్ స్థానిక యువకులు రొంగలి సత్యనారాయణ, బాల (నేపాల్), పెనుమత్స గణపతి, సంపంగి అనిల్ తదితరులు పైపు బకెట్లతో మొక్కలకు నీళ్లు పోసి సేవాభావాన్ని చాటుకున్నారు. వీరి పనిని చూసి స్థానికులు వాకర్స్ అభినందించారు.

## ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

### సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రెహమాన్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సందీప్

విశాలాంధ్ర - విశాఖ : తిరుపతిలో జరగబోయే 17వ ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ రెహమాన్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.సందీప్ లు కోరారు. ఆరిలోవ అంబేద్కర్ జంక్షన్ వద్ద ఏఐవైఎఫ్ జాతీయ మహాసభల పోస్టర్ ని ఆదివారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మే 15 నుండి 18 వరకు చారిత్రాత్మక నగరం తిరుపతిలో మొట్టమొదటిసారిగా ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలు జరగబోతున్నాయన్నారు. ఈ మహాసభలకు చాలా ప్రాధాన్యత ఉందని, దేశంలోని 29 రాష్ట్రాల నుండి ప్రతినిధులు వస్తున్నారని తెలిపారు. వేలాది మంది యువతీ, యువకులతో తిరుపతిలో భారీ ర్యాలీ జరగనుందని తెలిపారు. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, అశాంతి, ప్రాంతీయత, మతతత్వ విధానాలు, జాతీయ విద్యా విధానం, ఉపాధి తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. యువత ఈ మహాసభలను జయప్రదం చేయాలన్నారు.

## మరిడిమాంబ ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం ఇచ్చిన గొర్లె రామనాయుడు

విశాలాంధ్ర - పెందుర్తి : పెందుర్తిలో ప్రముఖ దేవాలయం శ్రీ మరిడిమాంబ ఆలయం పునర్నిర్మాణం కోసం భారతీయ జనతా పార్టీ పెందుర్తి నియోజకవర్గం కన్వీనర్ గొర్లె రాము నాయుడు లక్ష రూపాయలు విరాళం ఇచ్చారు. ఆదివారం జరిగిన శ్రీ మరిడిమాంబ అమ్మవారి పండుగ మహోత్సవంలో పాల్గొన్న పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే, ఏపీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, జీవీఎంసీ టిడిపి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు సమక్షంలో తండ్రి కీర్తిశేషులు గొర్లె చిన్న అప్పలనాయుడు, తల్లి సత్యవతి దంపతుల పేరున రాము నాయుడు ఆయన భార్య రత్నమాల, కుమారుడు ప్రత్విక్ నాయుడు, కుమార్తె సోహితా నాయుడు లక్ష రూపాయలు మొత్తాన్ని ఆలయ నిర్మాణానికి విరాళంగా అందజేశారు. అలాగే బిజెపి జిల్లా కార్యదర్శి నాదెళ్ల జ్యోతి 11 వేల 116 రూపాయలు మొత్తాన్ని ఆలయ నిర్మాణానికి తన వంతుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వేగి పరమేశ్వర రావు, వేగి దివాకర్ , సానాపతి సోమశేఖర్ రాజు హరి గోపాల్ సబ్బవరపు రవి నాగేశ్వరరావు గోవింద్ తదితర ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడిలో మృతులకు నివాళులర్పించిన విశాఖ జర్నలిస్టులు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన భారతీయులకు విశాఖలో జర్నలిస్టులు ఘన నివాళులు అర్పించారు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఆర్కే బీచ్ కాళీమాత ఆలయం వద్ద కొవ్వొ త్తుల వెలిగించి ప్రాణాలకు కోల్పోయిన అమా యకుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు అదే సమయంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలపై భారత్ ప్రభుత్వం ధీటుగా సమాధాన చెబుతోందని ఈ విషయంలో పూర్తిగా వర్కింగ్ జర్నలిస్టులో భారత్ ప్రభుత్వానికి అండగా నిలుస్తారని ప్రకటించారు. ఏపీయూడబ్ల్యూజే విశాఖ యూనిట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు కే రాము.ఆర్ రామ చంద్రరావు ఏపీ స్టేట్ కౌన్సిల్ సభ్యులు డి.హరినాథ్ కలం వాసుఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ యూ నియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే చంద్రమోహన్ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు చందు యాదవ్రవి గూగుల్ శ్రీనివాస్ ఏపీయూడబ్ల్యూజే ఉపాధ్యక్షులు మెట్ట కృష్ణారావు ఏపీయూ డబ్ల్యూజే సభ్యులు వాసుపల్లి అప్పలరాజు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు. ఉగ్రవాదాన్ని సమూలంగా మట్టు పెట్టడంలో భారత్కు అన్ని దేశాలు కూడా మద్దతుగా నిలుస్తాయని జర్నలిస్టులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఉగ్ర దాడి అమానుషం... ఉక్కు నగరంలో కొవ్వత్తులతో నిరసన

విశాలాంధ్ర - పెదగంట్యాడ : కాశ్మీర్ లోని పేహాల్‌గాంలో పర్యాటకులపై ఉగ్ర వాదులు కాల్పులు జరపడాన్ని ఉక్కు కుటుంబాలు నిరసించాయి. ఉక్కు నగరం సెక్టార్ -12 నుంచి శ్రీష్టి వరల్డ్ స్కూల్ వరకు అధికారులు, ఉద్యోగ కుటుంబాలు ఉగ్ర వాద చర్యను నిరసిస్తూ కొవ్వ త్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఉగ్రవాదం పెచ్చు పెరిగిందని, కేంద్ర ప్రభుత్వం ఉగ్ర మూకలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో అధికారులు గొడుగు చంద్ర మౌళి, వై.ఎంరావు, కుమార స్వామి, కె.తాతరావు, చెన్న కిషోర్, అధికారి, రాధిక, చక్రవర్తి, అప్పారావు, భాస్కరరావు,కోటయ్య, రాథోడ్, చంద్ర కళ, ప్రకాష్ పాల్గొన్నారు.

# అవసరమైతే మా సౌకర్యాలు తగ్గించుకుంటాం : హోం మంత్రి అనిత

విశాలాంధ్ర - సింహాచలం : ఈ నెల 30న జరగనున్న ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి నిజరూప దర్శనం (చందనోత్సం) ఏర్పాట్లను రాష్ట్ర హెూంమంత్రి వి.అనిత, జిల్లా కలెక్టర్ హరింద్ర ప్రసాద్ బృందం, పోలీస్ కమిషనర్ శంక బ్రతా బాగ్చి బృందం, దేవాదాయ శాఖ ఇంచార్జ్ కమిషనర్ కె రామచంద్ర మోహన్ ఇంచార్జ్ ఈఓ. కె సుబ్బారావు తో కలసి పరిశీలించారు. ముఖ్యంగా రూ.300/-, 1,000/-, 1,500/-(ప్రోటోకాల్) క్యూ లైన్‌లను, అందులో భక్తులకు కావలసి సౌకర్యాలను పరిశీలించారు. పిదప మంత్రి విలేకరులతో మాట్లాడుతూ అవసరమైతే మా సౌకర్యాలు తగ్గించుకుని భక్తులకు ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఐదుగురు మంత్రుల బృందం చందనోత్సవం ఏర్పాట్లు పై సమీక్షించడం జరిగిందన్నారు. ఇటీవలే వివిధ ఆలయాల్లో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించామన్నారు. ఉదయం ఆరు గంటల వరకే అంతరాలయం దర్శనాలు (ప్రోటోకాల్) ఉంటాయని దయచేసి వివిఐపి, విఐపి, తదితర ప్రముఖులు సహకరించాలని విజ్ఞప్తి. నిజరూప దర్శనం కు తరలివచ్చే భక్తులు ప్రధానంగా వాహనాల పార్కింగ్ కి సంబంధించి నిర్దిష్టమైన ప్రణాళికను ప్రకటించారు. దేవస్థానం ఏర్పాటు చేసిన వాహనాల్లో మాత్రమే భక్తులను సింహగిరి తరలించడం జరుగు తుందని స్పష్టం చేసారు. భక్తుల వాహనాల కోసం కొండ దిగువ సుమారు 17 ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేసినట్టు పేర్కొన్నారు. హనుమంతవాక, శొంఠ్యాం రోడ్డు మార్గంలో వచ్చే భక్తుల్లో రూ. 1500 లు, రూ.1000 లు టికెట్లు తీసుకొన్నవారు శ్రీకృష్ణాపురం గోశాల వద్ద, రూ.300లు టికెట్ తీసుకొన్నవారు కొత్త టోల్ గేట్ పక్కనున్న రెసిడెన్షియల్ స్కూల్ వద్ద, ఉచిత దర్శనం వారు అడవివరం జంక్షన్ వద్ద గల గ్రౌండ్ లో వాహనాలను పార్క్ చేసుకోవాలని సూచించారు. గోపాలపట్నం, వేపగుంట మార్గంలో వచ్చే రూ.1500లు, రూ.1000 లు టికెట్లు తీసుకున్న భక్తులు శ్రీనివాసనగర్ కళ్యాణ మండపం వద్ద, రూ.300 లు టికెట్ తీసుకొన్నవారు, ఉచిత దర్శనం భక్తులు పాత గోశాల జంక్షన్ వద్ద వాహనాలను నిలుపుకుని.. టికెట్ల పై నిర్దేశించిన సమయాలను పరిగణనలోనికి తీసుకుని.. రెండు గంటల ముందుగా మాత్రమే కొండపైకి దేవస్థానం ఏర్పాటు చేసిన వాహనాలలోనికి అనుమతించడం జరుగుతుందని వెల్లడించారు. భక్తులు చెప్పులు, సెల్ఫోన్లను పార్కింగ్ ప్రాంతాల్లో తమ సొంత బాధ్యతపై భద్రపరచుకోవాలని సూచించారు. సుమారు 5 వేల 6 వందల రన్నింగ్ ఫీట్ తో సుమారు 10, 400 మంది భక్తులకు సరిపోయేలా ఉచిత దర్శనం క్యూ 10,650 రన్నింగ్ ఫీట్ తో 7,100 కి సరపోయేలా 300 రూపాయల క్యూ ,8500 రన్నింగ్ ఫీట్ తో 5 వేల 700 మందికి సరిపడేలా రూ. 1,000/- రూపాయల క్యూ, 3150 రన్నింగ్ ఫీట్ తో రూ. 1,500/- రూపాయల టికెట్ భక్తులకు, వీవీఐపీలకు క్యూ కలుపుకొని సుమారుగా 38000 రన్నింగ్ ఫీట్ తో ఒకేసారి 25,300 మంది భక్తులు సరిపడేలా సిద్ధం చేశారు. 240 సీసీ కెమెరాలు, 135 చోట్ల తాగునీటి సదుపాయం 240 చోట్ల మరుగుదొడ్లు, 7 చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. అత్యవసర సేవలకు అగ్నిమాపక వాహనాలు, అంబులెన్స్ లు అందుబాటులో ఉంచుతున్నారు. ఉత్సవం విజయవంతంగా నిర్వహించడానికి సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా అధికార యంత్రాంగం భక్తులకు విజ్ఞప్తి చేశారు.

## రాయల్ ఎన్‌ఫీల్డ్ వారి 2025 హంటర్ 350 లాంచ్ అయింది

**విశాలాంధ్ర - విశాఖపట్నం :** మధ్యస్థ-సైజు మోటార్‌సైకిల్ విభాగంలో ప్రపంచ అగ్రగామిగా ఉన్న రాయల్ ఎన్‌ఫీల్డ్, ఈరోజు 2025 హంటర్ 350ని తొలి పరిచయం చేసింది - ఇది దాని ప్రముఖ స్ట్రీట్ రోడ్‌స్టర్ యొక్క తాజాదనపు ఫీచర్లతో నిండిన ఉన్నతీకరణ అయి ఉంది. ప్రపంచంలోని చల్లని ఇరుగుపొరుగు పరిసరాల నుండి ప్రేరణ పొంది, వాటి కోసం రూపొందించబడిన 2025 హంటర్ 350 మూడు కొత్త వర్ణమార్గాలు, ఉన్నతీకరించబడిన ఫీచర్లను అందిస్తుంది మరియు పట్టణ మోటార్‌సైకిల్ ఎలా ఉండాలని భావిస్తామో - సహజమైన, చురుకైన మరియు శ్రమరహితమైన శైలితో అలాగే దాని స్థాయిని పెంచుతూనే ఉంది. నగర వీధుల కోసం నిర్మించబడిన ఇది, స్వీయ-వ్యక్తీకరణ కోసం రూపొందించబడింది మరియు ఇప్పుడు ఇంతకు మునుపటి కంటే ఎంతో ఎక్కువ సౌకర్యవంతంగా మరియు సామర్థ్యం కలిగి ఉంది, ఈ 2025 హంటర్ 350 ముంబై మరియు న్యూఢిల్లీలలో ఏకకాలంలో ఆతిథ్యమివ్వబడిన రాయల్ ఎన్‌ఫీల్డ్ వారి మొట్టమొదటి వీధి సంస్కృతి ఉత్సవం అయిన హంటర్‌హుడ్‌లో ఆవిష్కరించబడింది. ఈ ప్లాట్‌ఫామ్ వీధి యొక్క శక్తి నుండి జన్మించిన మరియు దానికి సంబంధించిన మోటార్‌సైకిల్‌కు కచ్చితమైన లాంచ్‌ప్యాడ్ లాగా పనిచేసింది

## పాలస్తీనాకు సంఘీభావంగా చిత్ర ప్రదర్శన

**విశాలాంధ్ర - విశాఖ :** పాలస్తీనా విముక్తి ఉద్యమానికి సంఘీభావంగా "ఫైవ్ బ్రోకెన్ కెమెరాస్" సినిమా స్క్రీనింగ్ ని ఆదివారం వైజాగ్ సినీఫిల్స్ నిర్వహించింది. పాలస్తీనా వెస్ట్ బ్యాంక్‌కు చెందిన బిలిన్ అనే గ్రామం ఇజ్రాయెల్ దురాక్రమణకు వ్యతిరేకంగా చేసిన ప్రతిఘటనను ఫైవ్ బ్రోకెన్ కెమెరాస్ సినిమా చూపి స్తుంది. బిలిన్‌తో పాటు ఆ చుట్టుపక్కల గ్రామాల నివాసితులు శతాబ్దాలుగా నివసిస్తున్న భూమిని ఆక్రమిస్తూ ఇజ్రాయెల్ రక్షణ దళాలు ప్రదర్శించిన క్రూరత్వాన్ని ఈ చిత్రం స్పష్టంగా చూపించింది. స్క్రీనింగ్ అనంతరం, సినిమాలో కనిపించిన అణచివేత, ఆక్రమణ, ప్రతిఘటన వంటి అంశాలపై చర్చ జరిగింది. చారిత్రకంగా పాలస్తీనా భూభాగంపై ఇజ్రాయెల్ సాగించిన దురాక్రమణ, దానికి వ్యతిరేకంగా పాలస్తీనా ప్రజల ప్రతిఘటనకు భారతదేశం చారిత్రకంగా మద్దతు ఇచ్చిన తీరు, ప్రస్తుత ఆర్ఎస్ఎస్-బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆ వైఖరి మార్చుకోవడంపై చర్చ జరిగింది. అనంతరం నిర్వాహకులు పాలస్తీనా ప్రజల స్వేచ్ఛా పోరాటానికి మద్దతు ఇవ్వవలసిన అవసరం గురించి మాట్లాడారు. దురాక్రమణను ఆపేందుకు ఇజ్రాయెల్ పై, పాలస్తీనా భూమిని ఆక్రమించడంలో ఆ దేశ పాలకవర్గానికి సాయమందిస్తున్న కంపెనీలపైనా, దురాక్రమణ నుండి లాభం పొందుతున్న కంపెనీలపైనా ఒత్తిడి తీసుకురావడానికి బాయ్‌కాట్, డైవెస్ట్‌మెంట్, సాంక్షన్స్ ఉద్యమంలో పాల్గొనాలని నిర్వాహకులు హాజరైన వారిని కోరారు.

## ఆలయం పున ప్రతిష్ట మహోత్సవాన్ని విజయవంతం చేయాలి

**విశాలాంధ్ర - పద్మనాభం :** పద్మనాభం మండలంలో కొలువైయున్న శ్రీ అనంతపద్మనాభ స్వామి కొండపై ఉన్న దేవాలయంలో కొన ప్రతిష్ట మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆలయం ఈవో నానాజీ బాబు పలువురు భక్తులను కోరారు. ఈ సందర్భంగా కుంతీ మాధవ స్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతపద్మనాభ స్వామి వారి కొండ శిఖరం పై స్వామివారి ఆలయం పనులు పూర్తి కావడంతో స్వామివారిని ఆలయంలో పున ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించడానికి అందరు సహకారం అందించాలని ఈ కార్యక్రమం మే నెల 5 నుండి తొమ్మిదవ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. పార్టీలకు అతీతంగా అన్ని గ్రామాల నుండి ఎంతో కొంత హార్దిక సహకారాన్ని సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాంబాబు,, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కే రమణ,మాజీ జడ్పిటిసి కే దామోదర్ రావు, కృష్ణాపురం పద్మనాభం గ్రామాలకు చెందిన భక్తులు ఎస్ నారాయణరావు ఆర్ సన్యాసిరావు కే లక్ష్మీ నాయుడు గుర్రపు ప్రసాదు రిటైర్డ్ టీచర్ బి.సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల నృత్య నికేతన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ నృత్యోత్సవాలు

**విశాలాంధ్ర - పెందుర్తి :** జీవీఎంసీ 97వ వార్డు చిన్న ముచ్చట సమీపంలోని శాంతినగర్ లో గల శ్రీ నిర్మల నృత్య నికేతన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ నృత్యోత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. నిర్మల నృత్య నికేతన్ పాఠశాలలో జరిగిన వేడుకల్లో గిన్నీస్ బుక్ లో చోటు దక్కించుకున్న విద్యార్థులకు సీనియర్ నాట్య గురువు డా. పసుమర్తి వెంకట రమణ చేతుల మీదుగా గిన్నీస్ సర్టిఫికెట్స్ అందచేసారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు నిర్మల మందహాస్, ప్రిన్సిపాల్ గురు డా. బొల్లాప్రగడ విజయజ్యోతి, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని విజేతలను అభినందించారు. ముందుగా సభ నిర్వహించి ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన అమరులకు నివాళులు అర్పించి వారి ఆత్మశాంతి కోసం మౌనం పాటించారు.

## ఐటీడీఏ లేకపోవడానికి గత ప్రభుత్వమే కారణం!

### - రాష్ట్ర టీడీపీ గిరిజన కార్యనిర్వాహక కార్యదర్శి,
### - మాజీ మండల ఉపాధ్యక్షులు బైరిసింగి దినకర్

**విశాలాంధ్ర - మెలియాపుట్టి :** జిల్లాల పునర్విభజన జరిగిన తర్వాత శ్రీకాకుళం జిల్లాకు ఐటిడిఏ లేక పోవడానికి గత ప్రభుత్వమే కారణమని రాష్ట్ర టీడీపీ గిరిజన కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ మండల ఉపాధ్యక్షులు బైరిసింగి దినకరావు తెలిపారు. ఆదివారం స్థానిక విలేకరులకు ఓ ప్రకటన ద్వారా తెలియజేస్తూనే, కొంతమంది వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు ఐటిడిఏ కావాలని ఇప్పుడు డిమాండ్ చేస్తుండడం విడ్డూరంగా ఉందన్నారు. ఇటీవల కాలంలో స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఇదే విషయమై ఐటిడిఏ మెలియాపుట్టిలో ఏర్పాటు చేయాలని అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగిందని, ప్రభుత్వం దీనిపై స్పందిస్తూ మెలియాపుట్టి మండల కేంద్రంలో ఐటిడిఏ ని ఏర్పాటు చేయనున్నట్లు అసెంబ్లీలో ప్రతిపాదించడం అందరికీ విధితమేనన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. జిల్లాల పునర్విభజన చేపట్టేటప్పుడు కనీసం గిరిజనుల అభిప్రాయాలు సైతం గత ప్రభుత్వం తీసుకోలేదని ఈ సందర్భంగా గుర్తు చేస్తూనే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం మెలియాపుట్టిలో ఐటీడీఏ ఏర్పాటు విషయమై అన్ని వర్గాల వారి అభిప్రాయాలు తీసుకుని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాల పునర్విభజన వల్ల శ్రీకాకుళం జిల్లాలో గిరిజన ప్రజానీకానికి లాభం కంటే నష్టమే ఎక్కువగా ఉందన్న విషయాన్ని పలువురు తెలుసుకొని మాట్లాడాలని అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి మారుమూల గిరిజన పల్లెలకు సైతం రహదారి సౌకర్యం మెరుగుపరచడంతో పాటు మౌలిక సదుపాయాలు కల్పన తదితర ఇతర సౌకర్యాలను సైతం ప్రస్తుత ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో డోలి మోతలువంటి పరిస్థితులు భవిష్యత్తు కాలంలో ఉండకూడదనే ఉద్దేశంతో కొండపైన గ్రామాలకు సైతం రహదారులును ఈ ప్రభుత్వం వేయిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వంతోనే గిరిజన ప్రాంతాలభివృద్ధితో పాటు గిరిజనులును అన్ని రంగాలలో రాణించడం తోపాటు ఆర్థికంగా జరిగేలా ముందుకు సాగుతుందన్నారు. దినకర్ తో పాటు గిరిజన సంఘం నాయకులు నారాయణ పలువురు గిరిజనులు తదితరులు ఉన్నారు.

## పోలాకి శ్మశానంలో పేరుకుపోతున్న చెత్త

**విశాలాంధ్ర - పోలాకి :** పోలాకి పంచాయతీలో ఎంతోకాలంగా రోజు రోజుకి స్మశానంలో పేరుకు పోతుంది సేకరించే చెత్తా చెదారాన్ని మార్కెట్ నడిబొడ్డున స్మశానం చెంతకు చేరుతున్న విషయం నిజమే గాని ఎన్నో సంవత్సరాలుగా ఈ సమస్య తీరని లోటు అని గ్రామస్తులు ఆదివారం విలేకరులకు తెలిపారు. వెదుళ్లవలస ఇందిరానగర్, కొత్తపేట, గంట పేట, నరసాపురం, ఎస్సీ కాలనీ తదితర ఏడు గ్రామాల నుండి సేకరించిన చెత్త చెదారాన్ని పోలాకి మార్కెట్ పక్కనే స్మశానంలో కుప్పలు తెప్పలుగా పేరుకుపోవడంతో గ్రామ ప్రాంత వాసులు దుర్వాసనతో ముక్కున వేనేస్కోవటం అలవాటై పోయింది అని గ్రామస్తులంటున్న మాటలు నిజమే అని ఈ చెత్త చదవాలని చూస్తే తెలుస్తుంది. స్థానిక సర్పంచ్ మజ్జి రమణమ్మ లక్ష్మీనారాయణ మరియు పంచాయతీ సెక్రెటరీని వివరణ కోరగా మండలంలో వందలాది ఎకరాలు ప్రభుత్వ భూములు ఉండగామండలకార్యాలయంలో పలుమార్లుజనరల్ బాడీ లో ఎమ్మెల్యే ముందు తాశీ ల్దార్ కు పలుమార్లు ప్రస్తావించినా రేపు నాడు అంటూ అధికారులు తప్పించి తిరుగుతున్నారని స్థానిక సర్పంచ్ మజ్జి రమణమ్మ వాపోయారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకుని వేగవంతం చేయాలని తెలిపారు.

## గ్రంధాలయంలో సమ్మర్ క్యాంపు

**విశాలాంధ్ర - ఆనందపురం :** ఆనందపురం గ్రంథాలయంలో ఈనెల 28 సోమవారం నుండి జూన్ 6 వరకు వేసవి విజ్ఞాన శిబిరాలు నిర్వహించబడునని గ్రంథాలయ అధికారి బి.వి.ఎస్ అప్పారావు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయాల శాఖా సంచాలకులు, విశాఖపట్నం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వారి ఆదేశముల ప్రకారం ఆనందపురం శాఖా గ్రంథాలయము నందు 40 రోజులు వేసవి విజ్ఞాన శిబిరం( సమ్మర్ క్యాంపు )నిర్వహించబడునన్నారు.ఈ శిబిరంలో 1.కథలు వినడం, 2.పుస్తకాలు చదవడం 3.కథలు చెప్పడం, 4.ఆటలు, క్విజ్, జి.కే. లాంటి వినోదకార్యక్రమములు నిర్వహించబడునన్నారు. విద్యార్థులు సమ్మర్ క్యాంప్ ను సద్వినియోగ పరుచుకోవాలన్నారు.

## ఉగ్రదాడిని నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ

**విశాలాంధ్ర - మల్కాపురం :** పారిశ్రామిక ప్రాంతం పరిధి 59వ వార్డు చైతన్య నగర్ లో ఇటీవల జమ్మూ కాశ్మీర్ ఉగ్రదాడిలో మరణించిన భారతీయులకు నిరసనగా ఆదివారం చైతన్య యువ సేవా సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ప్రతి ఒక్క భారతీయుడు తమ నిరసన గలాన్ని వినిపించాలని ఉగ్రవాదాన్ని ముట్టించే వరకు కేంద్ర ప్రభుత్వంచే చర్యలు తీసుకొని భారతదేశ చెత్తా చూపాలని దీనికి ప్రతి ఒక్కరు సంఘీభావం తెలపాలన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక యువత యువజన సేవా సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడులను ఖండిస్తూ ప్రదర్శన

**విశాలాంధ్ర - విశాఖ :** కాశ్మీర్ పహల్గామ్ లో జరిగిన ఉగ్రవాదుల దాడులను ఖండిస్తూ మాధవధారలోని అల్లూరి సీతారామరాజు విగ్రహం నుండి బిర్లా జంక్షన్ అంబేద్కర్ విగ్రహం వరకు అఖిల పక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దాడిలో మృతి చెందిన అమరులకు నివాళులర్పిస్తూ శాంతి ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్పొరేటర్ బి.గంగారావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.చంద్రశేఖర్, టిడిపి వార్డు అధ్యక్షులు సనపల వరప్రసాద్, 50వ వార్డు కార్పొరేటర్ వావిల పల్లి ప్రసాద్, మత్స్య కార్మిక సంఘం నాయకులు నెయ్యల నాగభూషణరావు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమా ఖ్య నాయకురాలు బేగం, వివిధ ప్రజా సంఘాల, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉగ్రవాద దాడిలో మరణించిన వారికి నివాళి అర్పించిన పాస్టర్స్

**విశాలాంధ్ర - ఆనందపురం :** కాశ్మీర్ ప్రాంతంలోని పహాలగంలో జరిగిన ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తు ఆదివారం ఆనందపురం మండల పాస్టర్స్, గ్రామస్తులు కలిసి మరణించిన వారికి నివాళులర్పిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. మతములో నుండి బయటకు వచ్చి సాటి మనిషిని మనిషిగా గౌరవించవలెనని నినాదములు చేసినారు. ఫెలోషిప్ అధ్యక్షులు ప్రభుదాస్, వైస్ ప్రెసిడెంట్ శాంతిరాజు ట్రెజరరీ జాన్ మోజెస్ ప్రభాకర్ సంఘ విశ్వాసులు , గ్రామస్తులు గొల్ల జాని ,రవి ,రమణ శ్రీను తదితరులు పాల్గొని నివాలు లు అర్పించారు.

## తక్షణ రుణ యాప్‌ల మోసం కేసు : మాస్టర్ మైండ్‌తో సహా 9 మంది అరెస్ట్, భారీగా క్రిప్టో ఆస్తులు స్వాధీనం

**విశాలాంధ్ర - విశాఖ క్రైమ్ :** విశాఖపట్నం సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు ఇన్స్టెంట్ లోన్ యాప్ ల మోసానికి సంబంధించిన ఒక పెద్ద కేసును ఛేదించారు. ఈ కేసుకు సంబంధించి ప్రధాన సూత్రధారి (మాస్టర్ మైండ్)తో సహా మొత్తం 9 మంది నిందితులను అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి భారీ మొత్తంలో యు ఎస్ డి విలువైన క్రిప్టో కరెన్సీ ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహారాణి పేటకు చెందిన ఒక వ్యక్తి సుమారు %=೦%.2,000 అనధికార ఆన్‌లైన్ ఇన్‌స్టంట్ లోన్ యాప్‌లు నుంచి చిన్న మొత్తం లో లోన్ తీసుకొని తిరిగి డబ్బులు కట్టడం జరిగింది. అయినా సరే వారు ఇంకా అధిక మొత్తంలో డబ్బులు చెల్లించాలని లేదా చెల్లించిన డబ్బులు ఇంకా మాకు రాలేదని సైబర్ నేరగాళ్ళు పలువిదాలుగా అతన్ని మానసిక ఒత్తిడికి గురి చేసి, అతను మరియు అతని భార్య యొక్క ఫొటోస్ ని నగ్నంగా మార్ఫింగ్ భాదితుని యొక్క కొంత మంది ఫ్రెండ్స్‌కి, రిలేటివ్స్ మరియు తన భార్య కు కూడా పంపించడం జరిగింది. బాధితుడి భార్య భయపడి 2000 రూపాయలు మోసగాడు ఇచ్చిన అకౌంట్ కి పంపించడం జరిగింది. ఆ మనోవేదన తట్టుకోలేక సదరు వ్యక్తి ఆత్మహత్య చేసుకుని మరణించాడు. తదుపరి బాధితుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు మహారాణి పేట పోలీసు వారు కేసు రిజిస్టర్ చేసి దర్యాప్తును ప్రారంభించారు. తదుపరి లోన్ యాప్ వేధింపుల వల్ల చనిపోయారని గ్రహించి శ్రీ కమిషన్ గారు ఇన్వెస్టిగేషన్ బాధ్యతల్ని సైబర్ క్రైమ్ పోలీసు వారికి అప్ప చెప్పడం జరిగింది. దర్యాప్తు ప్రారంబించిన సైబర్ క్రైమ్ పోలీస్ వారు, చనిపోయిన వ్యక్తి యొక్క మొబైల్ సేకరించి, అందులో వివిధ రకాల వర్చువల్ నెంబర్స్ నుంచి వాట్సాప్ ద్వారా బెదిరింపు మెసేజ్లు చనిపోయిన వ్యక్తి కి వచ్చాయని గమనించడం జరిగింది. అలాగే అతను వివిధ రకాల అనుమతి లేని లోన్ ఆప్స్ నుంచి లోన్ తీసుకోవడం కూడా జరిగిందని, ఆ యొక్క లోన్ యాప్ "కాష్ మాక్స్", ఆ యొక్క యాప్ కోసం ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్ సోషల్ మీడియా లా ఎన్ఫోర్స్మెంట్ ద్వారా ఐపి లను కనుగొనగ అది బీహార్, రాజస్థాన్, ఢిల్లీ, కేరళ రాష్ట్రాలు వచ్చినట్టు గుర్తించడం జరిగింది. తదుపరి దర్యాప్తులో భాగంగా వాట్సప్ బెదిరింపు మెసేజ్లు ఎక్కడి నుంచి వస్తున్నాయో సాంకేతిక పరిజ్ఞానంతో తెలుసుకోగా అది పాకిస్తాన్ నుంచి ఆపరేట్ అవుతున్నట్టు నిర్ధారించడం జరిగింది. చనిపోయిన వ్యక్తి యొక్క బ్యాంక్ స్టేట్మెంట్ ఆధారంగా, చనిపోయిన వ్యక్తి లోన్ తీసుకున్న డబ్బులు అస్సాం మరియు గుజరాత్ బ్యాంక్ అకౌంట్స్ నుంచి వద్దాయి అని గుర్తించడం జరిగింది, అలాగే బాధితుడి భార్య వేసిన డబ్బులు అస్సాం కు చెందిన బ్యాంకు అకౌంట్ కు చేరాయి అని గుర్తించడం జరిగింది. వాటి యొక్క బ్యాంక్ స్టేట్మెంట్లు తీసుకొని అనాలిసిస్ చెయ్యగా ఆ అకౌంట్ ద్వారా ఇండియాలో మొత్తం అని రాష్ట్రాల్లో సుమారు తొమ్మిది వేల మంది బాధితుల వరకు డబ్బులు వెళ్లినట్టు గుర్తించడం జరిగింది. తదుపరి దర్యాప్తులో భాగంగా ఆ యొక్క అకౌంట్లకు డబ్బులు లేదా ఫండింగ్ ఎక్కడి నుంచి వస్తున్నాయి అని బ్యాంక్ స్టేట్మెంట్లను విశ్లేషించగా ఒక 61 అకౌంట్లో నుంచి ఆ ఎకౌంట్లో డబ్బులు అవుతున్నాయని నిర్ధారించి, ఆ యొక్క ఎకౌంట్లో వివిధ రాష్ట్రాల్లో ఉన్నట్లు గుర్తించడం జరిగింది. ఈ కేసు లో ఇప్పటివరకు 16 మంది ని అరెస్టు చేయడం జరిగింది. ఇంకా ఈ తక్షణ రుణ యాప్ల ఫ్రాడ్ చేస్తున్న అర్గనైజర్స్, బ్యాంక్ అక్కౌంట్ ఆపరాటర్స్, బ్యాంక్ అక్కౌంట్స్ సప్లయర్స్ తదితురలను అరెస్టు చేయవలసి ఉన్నది. ఈ సందర్భంగా విశాఖపట్నం పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా తక్షణ రుణ యాప్ల కు సంబందించిన నేరాలు రోజు రోజు కు పెరిగిపోతున్నాయి . కావున అనుమతి లేని ఆన్లైన్ లోన్ అప్స్ ద్వారా లోన్ తీసుకొని సైబర్ నేరగాళ్ల వలలో చిక్కవద్దని ప్రజలందరికీ విజ్ఞప్తి . మరియు ఎవరైనా సైబర్ నేరగాళ్ళు ఇచ్చే కమిషన్ కు ఆశపడి బ్యాంక్ అక్కౌంట్స్ ఓపెన్ ఓపెన్ చేసి ఇచ్చిన, బ్యాంక్ అక్కౌంట్స్ సప్లై చేసిన మరియు బ్యాంక్ ఆఫీసర్స్ ఎవరైనా సరిగా వెరిఫై చేయకుండా కరెంట్ బ్యాంక్ ఖాత లు తెరిచిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ అరెస్టులు మరియు క్రిప్టో ఆస్తుల స్వాధీనం సైబర్ నేరాలపై విశాఖపట్నం పోలీసులు తీసుకుంటున్న కఠిన చర్యలకు నిదర్శనమని తెలిపారు. ఈ తరహా నేరాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.సైబర్ క్రైమ్ ఫిర్యాదుల కొరకు సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల www.cybercrime.gov.in, లేదా టోల్ ఫ్రీ నెంబర్: 1930 లేదా శ్రీ కమిషనర్ ఆఫ్ పోలీస్: 7995095799 వారికి కాల్ చేసి ఫిర్యాదు చేయగలరని తెలిపారు.

## శ్రీ మరిడిమాంబ పండుగలో వేగి శ్రీను మజ్జిగ పంపిణీ

**విశాలాంధ్ర - పెందుర్తి :** పెందుర్తి ప్రజల ఇలవేల్పు శ్రీ మరిడిమాంబ పండుగలో సామాజికవేత్త, గ్రంథాలయ కమిటీ మాజీ చైర్మన్ వేగి శ్రీను భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఆదివారం జరిగిన పండుగ వేడుకల్లో ఆయన చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి వందలాదిమంది మహిళలు, చిన్నపిల్లలు, భక్తులకు మజ్జిగను అందజేశారు. వేసవి తీవ్రతతో అల్లాడిన భక్తులకు వేగి శ్రీను అందించిన మజ్జిగ ఎంతో ఉపశమనం కలిగించింది. వేగి శ్రీను సేవా తత్పరతను భక్తులు ఎంతగానో కొనియాడారు.

## ముదురుతున్న ఎండలతో ప్రజలు ఇబ్బందులు

**విశాలాంధ్ర - జలుమూరు :** గత రెండు రోజులుగా భానుడు ప్రతాపంతో తల్లడిల్లుతున్న ప్రజలు ఆదివారం మరింత వేడి పెరగడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు ఉదయం 9 గంటల నుండి పలువీధుల నిర్మాణుష్యంగా మారుతున్నాయి పట్టపగలు రోడ్డుపై వెళ్లేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అత్యవసర సమయంలో గొడుగులు ధరిస్తూ కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నారు ప్రస్తుతం ఎలా ఉంటే వైశాఖమాసం ఇంకా త్రీవరత ఉంటుందేమోనని ప్రజలు జడిసిపోతున్నారు బాలుడు ప్రతాపం తగ్గించి ప్రజలకు ఆదుకోవాలని పలువురు సూర్య భగవానునికి కోరుతున్నారు

## నిర్లక్ష్యం నీరుగారుతోంది

**విశాలాంధ్ర - నందిగాం :** స్థానిక ప్రగడ వీధిలో రక్షిత మంచినీటి పథకం ద్వారా అమర్చిన కుళాయికి ట్యాపు లేకపోవడంతో తాగు నీరు ఇలా వృధాగా పోతోంది. తాగునీటికి ఇక్కట్లు ఎదుర్కొంటున వేసవిలో ఇలా తాగు నీరు వృధాగా పో తుం డడంతో ఆందోళన చెందుచున్నామనీ ట్యాపు బిగించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి కుళాయికి ట్యాపు బిగిస్తామని పంచాయతీ కార్యదర్శి రమణబాబు పేర్కొన్నారు.

## బతికున్న వాళ్లను చంపేశారు

**విశాలాంధ్ర - నందిగాం :** మండలం నౌగాంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి పథకం పనులు జరుగున్నాయి. ఆ పనుల్లో పని చేస్తున్న ఇద్దరి వేతన దాదులకు గతంలో విధులు నిర్వహించిన క్షేత్రసహాయకుడు జాబ్ కార్డులో డెత్ నమోదు చేసినట్లు ప్రస్తుత క్షేత్రసహాయకుడు ధర్మారావు తెలిపారు. ఆయన చెప్పిన వివరాలిలా ఉన్నాయి. ఉపాధి పనులు చేస్తున్న దాసరి గురుమూర్తి, దాసరి కాటయ్య పేర్లను డెత్ జాబితాలో పొందు పరిచారని అందుచేత ఉపాధి వేతనం వారి పేరున జమ కావడం లేదని పేర్కొన్నారు. ఏపీవో నాగరాజు మాట్లాడుతూ ఈ విషయంపై సమగ్ర దర్యాప్తు చేపట్టి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు.



## అంగరంగ వైభవంగా శ్రీ మరిడిమాంబ పండగ

**విశాలాంధ్ర - పెందుర్తి :** పెందుర్తి పరిసర ప్రాంత ప్రజల ఆరాధ్య దేవత శ్రీ మరిడిమాంబ పండగ ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. తెల్లవారుజామునుండే వేలాది మంది భక్తులు అమ్మవారు దర్శించుకుని ముక్కులు చెల్లించుకున్నారు. నూతనంగా నిర్మించిన ఆలయంలో ఇటీవలే విగ్రహాన్ని ప్రతిష్ట చేయడంతో అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు అలాగే ఆలయాన్ని విద్యుత్ దీపాలు పూలమాలలతో సుందరంగా అలంకరించారు ఽ గతంలో ఎన్నడూ లేని విధంగా పెందుర్తిలో ప్రతి వీధిలోను భారీ సెట్టింగులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్య నారాయణ మూర్తి, అనకాపల్లి మాజీ శాసనసభ సభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, జీవీఎంసీ టిడిపి ఫ్లోర్ లీడర్ 96వ వార్డు కార్పొరేటర్ పీలా శ్రీనివాసరావు, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ పెందుర్తి గౌరీ సంఘం అధ్యక్షులు వేగి పరమేశ్వర రావు, భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ గొర్లె రాము నాయుడు,సీనియర్ నాయకులు వేగి దివాకర్, ఇందల రమణ, బర్రెడ్డి అప్పారావు,వార్డు అధ్యక్షులు డిబిఎల్ నాయుడు, సేనాపతి సోమశేఖర్ ,కర్రి కనకరాజు, బయలపూడి హరి గోపాల్ , నగేష్, కోరుబిల్లి సుందర్ రావు, బల్ రెడ్డి రామ కృష్ణ, లక్కీ గోవింద్, నరేష్ , సబ్బవరపు రవి, త్రినాథ్, సరగడం బుజ్జి తదితర ఎన్డీఏ కూటమి నాయకులు అమ్మవారు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## చిన్నారిపై కుక్కలు దాడి

**విశాలాంధ్ర - టెక్కలి :** మేజరు పంచాయతీ పరిధిలోని ఆధిఆంధ్రావీధికి చెందిన కె.తన్విక్ సాయి అనే ఐదేళ్ల బాలుడుపై ఆదివారం సాయంత్రం వీధికుక్కలు దాడిచేసి గాయపరిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇంటి బయట ఆడుకుంటున్న సమయంలో ఒక్కసారిగా వీధికుక్కలు చిన్నారిపై దాడిచేయడంతో గాయపడ్డాడు. బాలుడిని చికిత్స నిమిత్తం టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించారు. టెక్కలిలో వీధికుక్కలు బెడద అధికంగా ఉందని స్థానికులు అంటున్నారు.

## మరమ్మతుకు గురైన మంచినీటి ట్యాంకు

**విశాలాంధ్ర - నందిగాం :** మండలం సైలాడ గ్రామ పంచాయతీ బంజీరుపేట గ్రామంలో చిన్న తరహా రక్షిత మంచినీటి పదకం గత 6 నెలలు గా మరమ్మత్తులకు గురైంది. దీంతో తాగునీటికి ఇక్కట్లు ఎదుర్కుంటున్నామని ముద్ద. ధనంజయ రావు, క్షేత్ర స్థాయి లో పరిశీలించి చర్యలు తీసుకుంటామని పంచాయితీ కార్యదర్శి సీహెచ్. రవి తెలిపారు.

## ఉత్పత్తి కంపెనీలో రైతులు భాగస్వామ్యం అవసరం

### ఆర్ట్స్ సంస్థ ప్రతినిధి ఎన్.సన్యాసిరావు

**విశాలాంధ్ర - ఆమదాలవలస :** అల్లూరి సీతారామరాజు రైతు ఉత్పత్తి కంపెనీల ద్వారా వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు పవర్ టిల్లర్ లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ సంస్థ, ఎన్సీడీసీ సహకారంతో ఏర్పాటు చేసిన సమావేశం తాజంగి గ్రామం, చింతపల్లి మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లాలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ సంస్థ ప్రతినిధి ఎన్ సన్యాసిరావు మాట్లాడుతూ రైతు ఉత్పత్తి కంపెనీలో రైతులు భాగస్వామ్యం కావాలి. ఎఫ్‌బిఓ ద్వారా వచ్చే సబ్సిడీలు రైతులు పొందాలి అని తెలియజేశారు. రైతులు పాత విత్తనాలను సీడ్ బ్యాంకు ఏర్పాటు చేసుకుంటే సహజ వ్యవసాయం చేసినా దిగుబడి వస్తుంది అని అన్నారు. హైబ్రిడ్ విత్తనాలు వాడితే ఎరు వులు వేస్తేనే దిగుబడి వస్తాయి. ఎరువులు వాడ టం వలన నేల పాడవుతుంది, మనకి కూడా అనారోగ్యాలు వస్తాయి అని వివరించారు. పెట్టుబడి ఖర్చు పెరుగుతుంది అంతేకాకుండా దిగుబడులు కూడా అంతగా రావు అని వివరించారు. అందువలన పాత విత్తనాలను జాగ్ర త్తగా సీడ్ బ్యాంకు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పని చేస్తున్న ప్రాంతాల్లో వివిధ రకాల పాత విత్తనాలను పరిరక్షిస్తున్నాం అని చెప్పారు. నాటు కోళ్ల పెంచమని చెప్పారు, దీనివల్ల అద నపు ఆదాయం వస్తుందని అన్నారు. కూర గాయ లు తోటలు వేసుకోవడం వల్ల ఇంటికి సరిపడా ఉంచుకొని మిగతావి అమ్ముకోవడం ద్వారా అద నపు ఆదాయం వస్తుందని చెప్పారు. చెరువుల్లో చేపలు పెంచడం, చేపల చెరువు గట్టు వద్ద కూర గాయల పంటలు వేసుకోవడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఇక్కడ రైతులకు ఏవైనా మొక్కలు కావాలంటే మీకు ఇక్కడ నర్సరీ ఏర్పాటు చేస్తాం. ఏ మొక్కలు కావాలి అని అడగగా రైతులు బొప్పాయి, మామిడి, సపోటా, జామి, మునగ మొక్కలు కావాలి అని చెప్పారు. రైతులకు వరి లైన్ పద్ధతి, గులి రాగి పద్ధతి పైన శిక్షణ ఇప్పిస్తాం అని అన్నారు. ఆసక్తి ఉన్న యువతీ, యువకులకు పచ్చళ్ళు, వంటలు పైన శిక్షణ ఇస్తాం అని తెలియజేశారు. ముందుగా రైతులకు యాంత్రి కరణ వస్తువులను అందించా రు. ఈ కార్యక్రమంలో మన్యం సహజ ఎఫ్ బి ఓ సీఈవో బెండి శంకర రావు, ఏ ఇంకా రామస్వామి మాజీ సర్పంచ్, పి కాంతమ్మ మాజీ సర్పంచ్, అల్లూరి సీతారామరాజు ఎఫ్ బి ఓ దారాలమ్మ తల్లి రిసోర్స్ పర్సన్ ఎల్ శారదమ్మ, ఏ ఎస్ ఆర్ ఎఫ్ బి ఓ సీఈఓ కె చలపతి , రైతులు, ట్రైబల్ అగ్రికల్చరల్ ప్రాక్టీసెస్ అసోసియేట్ మెట్ట సోని యా, కోఆర్డినేటర్ గోవిందరావు, జీవా ప్రాజెక్టు కోఆర్డినేటర్ కృష్ణ, ఆర్ట్స్ స్టాఫ్ హాజరయ్యారు.